**D**

SL. No. : R

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 57 ]
Total No. of Questions : 57 ]

**CCE PR**
**UNREVISED**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L** **Code No. : 85-L**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

## Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹಳೆ ಪಠ್ಯಕ್ರಮ / Old Syllabus)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)**

ದಿನಾಂಕ : 29. 03. 2019 ] [ Date : 29. 03. 2019

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 57 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here



[ Turn over

I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : 10 × 1 = 10

1. భారతదేశంలో బ్రిటిషువారు పెట్టిన పారిశ్రామిక పెట్టుబడుల వలన

(A) భారతదేశ పరిశ్రమలు అభివృద్ధి అయినవి

(B) ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవం జరిగింది

(C) భారతీయ సంపద తూట్లు పొడవడానికి కారణమైంది

(D) భారతదేశ నిరుద్యోగ కుశలకార్మికులకు ఉద్యోగం దొరకింది

2. **A** పట్టిలో నాయకులు మరియు **B** పట్టిలో స్వాతంత్ర్య భారతదేశంలో వారు పొందివున్న పదవులను ఇచ్చారు. వాటిని సరిగ్గా జతపరిచి సరియైన జవాబు గుంపును గుర్తించండి :

| ***A* పట్టి** | ***B* పట్టి** |
|---|---|
| (a) మౌంట్ బ్యాటన్ | (i) ప్రధాన మంత్రి |
| (b) జవాహరలాల్ నెహ్రూ | (ii) హోం మంత్రి |
| (c) డా. బాబు రాజేంద్రప్రసాద్ | (iii) గవర్నర్ జనరల్ |
| (d) సర్దార్ వల్లభాయ్ పటేల్ | (iv) రాష్ట్రపతి |

| | ***a*** | ***b*** | ***c*** | ***d*** |
|---|---|---|---|---|
| (A) | ii | iv | i | iii |
| (B) | iii | i | iv | ii |
| (C) | i | ii | iii | iv |
| (D) | iv | iii | ii | i |

3. ఒక దేశం మరొక దేశాన్ని తన స్వాధీనానికి తీసుకొని ఆదేశ సార్వభౌమత్వాన్ని స్వార్థం కొరకు దురుపయోగ పరుచుకోవడాన్ని .................... అని అంటారు.

(A) వెట్టిచాకిరి (B) వర్ణబేద నీతి

(C) శీతల సమరం (D) వర్తక స్థావరాల అధికారం

4. 1947 లో భారతదేశం మరియు పాకిస్తాన్ యుద్ధం జరిగినప్పుడు ప్రపంచ సంస్థ యుద్ధ విరామ ఆదేశం ఇచ్చింది. ఎందుకంటే అది

(A) యుద్ధంను వ్యతిరేకిస్తుంది

(B) అంతర్జాతీయ శాంతిని కాపాడుతుంది

(C) యుద్ధానికి సిద్ధతనుకోరుతుంది

(D) యుద్ధ ఆదేశానికి ప్రపంచ సంస్థ అనుమతి కావలసి వచ్చింది

5. కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పాఠశాల మైదానంను స్వచ్ఛం చేస్తారు. ఇది

(A) కూలి రహిత శ్రమ (B) కూలి సహిత శ్రమ

(C) సంఘటిత శ్రమ (D) అసంఘటిత శ్రమ

6. స్త్రీభ్రూణ హత్యను అరికట్టు ఉద్దేశం కొరకు

(A) కుటుంబ యోజనను జారీకి తెచ్చారు

(B) స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించారు

(C) స్క్యానింగ్ కేంద్రాలు జైవిక లింగాలను గుర్తించాడాన్ని నిర్బంధించారు

(D) పిల్లల హక్కు చట్టంను జారీకి తేచ్చారు

7. సర్వజన స్థాలాలలో ధూమపానం నిషేందించారు. ఎందుకంటె

(A) పొగాకు సేవనం ఆరోగ్యానికి హానికరం

(B) సర్వజన స్థలాలలో స్వచ్ఛతను కాపాడుటకు

(C) పొగాకు ఉత్పాదన లైసన్స్ కావలసివచ్చింది

(D) పొగాకును చట్టపరంగా నిషేదించారు

8. ఈ భూపటములో గుర్తించిన అంతర్జాతీయ విమానాశ్రయాలను సరిగ్గా జతపర్చండి :




(A) 1 — అమృతసర్, 2 — హైదరాబాద్ , 3 — ముంబై, 4 — గౌహతి

(B) 1 — ముంబై, 2 — గౌహతి, 3 — అమృతసర్, 4 — హైదరాబాద్

(C) 1 — హైదరాబాద్ , 2 — ముంబై, 3 — గౌహతి, 4 — అమృతసర్

(D) 1 — గౌహతి, 2 — అమృతసర్, 3 — హైదరాబాద్ , 4 — ముంబై

9. 'బ్యాంకులకు బ్యాంకు' అని పిలువ బడినది

(A) పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు

(B) భూ అభివృద్ధి బ్యాంకు

(C) ఎక్సిం బ్యాంకు

(D) భారతీయ రిజర్వు బ్యాంకు

10. వీరు భారత ప్రభుత్వం నుండి 'తెరచిన అంతరిక్ష నీతి' సదవకాశాన్ని ఉపయోగించుకొన్న పారిశ్రామికవేత్త

(A) డా. ప్రతాప్ రెడ్డి

(B) నరేశ్ గోయల్

(C) నారాయణమూర్తి

(D) ధీరుభాయి అంబాని

II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : 14 × 1 = 14

11. కాలచక్రం అనగానేమి ?

12. రాజ్యాంగంలో 42వ తిద్దుబడి ద్వారా 'లౌకిక' అనుపదంను చేర్పించారు. ఎందుకు ?

13. శీతల సమరం తర్వాత పరిణామం ఏమి ?

14. నిరక్షరాస్యతను నిర్మూలించుటలో విద్యాహక్కు చట్టం మహత్వమేమి ?

15. సార్క్ ప్రగతికి అడ్డంకెయిన అంశం ఏది ?

16. 'కూలియింద శాలెగె' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమేమి ?

17. భారతదేశంలో చాలా ఎక్కువ వర్షం కురియు ప్రదేశమేది ?

18. సువర్ణక్రాంతి అనగానేమి ?

19. కోసి పథకం నుండి నేపాల్‌కు ఎట్లు అనుకూలమెయింది ?

20. పెట్రోలియంను 'ద్రవరూప బంగారం' అని ఎందుకు పిలుస్తారు ?

21. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పు అనగానేమి ?

22. తలసరి ఆదాయంను ఎట్లు కనుగొంటారు ?

23. లోటు (కొరత) ఆదాయం-వ్యయం అనగానేమి ?

24. జిల్లా పారిశ్రామిక కేంద్రాలను ఎప్పుడు స్థాపించారు ?

III. కింది ప్రశ్నలకు *రెండు* నుండి *నాలుగు* వాక్యాలలో జవాబు రాయండి : 25 × 2 = 50

25. రాబర్ట్ క్లైవ్ 'ద్వి-ప్రభుత్వ పద్దతి'ని వివరించండి.

26. మూడవ ఆంగ్లో-మెసూరు యుద్ధం ఆంగ్లేయులకు వరం అయింది. ఎట్లు ?

27. సత్యశోధక సమాజం ప్రతిపాదించిన సంస్కరణలను వివరించండి.

*లేదా*

అనిబెసెంట్ భారతీయ తాత్వికత్వం మరియు స్వాతంత్ర్యోద్యమాలకు చేసిన సేవలేవి ?

28. ముసోలిని ఎట్లు సర్వాధికారి అయ్యాడు ?

29. మతవాదం ఎట్లు మన సమాజానికి ప్రముఖ సమస్య అయింది ?

30. బయోత్పాదనతో ఏర్పడు పరిణామాలేవి ?

31. పర్యావరణ సంరక్షణ ఉద్దేశంనకు జరిగిన ఏవెన నాలుగు ఉద్యమాలను పేర్కొనండి.

32. శివాలిక్ శ్రేణులు గురించి టిప్పణి రాయండి.

33. నల్లరేగడి మట్టి మరియు ఎడారి మట్టికి వున్న వ్యత్యాసాలేవి ?

34. భారతదేశంలో అరణ్య సంరక్షణ ప్రాముఖ్యతను తెల్పండి.

35. భోగోళిక సమాచార వ్యవస్థ ( GIS ) ప్రాముఖ్యత ఏమి ?

36. సముద్రతీరకోతను ఎట్లు అరికట్టువచ్చును ?

37. గ్రామీణ ప్రజలు నగరాలకు వలస పోవుటను అరికట్టుటకు తీసుకొన్న విధానాలేవి ?

38. పంచవార్షిక ప్రణాళికల ఉద్దేశాలేవి ?

39. 'ప్రపంచీకరణం ఆరోగ్యం పె నకారాత్మక పరిణామాం ఏర్పడింది'. ఎట్లు ?

40. ప్లాసి యుద్ధం ఫలితాలను తెల్పండి.

41. కొడగు తిరుగుబాటులో గుడ్డేమనె అప్పయ్యగౌడ పాత్ర వివరించండి.

42. రెగ్యులేటింగ్ చట్టంలోని నిబంధనలేవి ?

43. విశ్వ ఆరోగ్య సంస్థ కార్యసూచికలోని విషయా లేవి ?

44. బాలకార్మిక సమస్య పెరుగుటకు కారణాలేవి ?

45. భారతదేశ ఆర్థికాభివృద్ధిపె మాన్సూన్ పవనాలు చూపు ప్రభావమేమి ?

46. మట్టిని ఎట్లు సంరక్షించవచ్చును ?

47. గోధుమ రబీకాలపు ప్రముఖ పంట అయింది. ఎందుకు ?

48. అనాభివృద్ధి దేశాల లక్షణాలేవి ?

49. ఒక దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల ప్రాముఖ్యత ఏమి ?

IV. ఈ కింది ప్రశ్నలకు ఆరు లేదా ఎనిమిది వాక్యాలతో జవాబు రాయండి : $6 \times 3 = 18$

50. 'ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామిక విప్లవం 1857 వ తిరుగుబాటుకు కారణమెయింది.' స్పష్టీకరించండి.

*లేదా*

'ఆంగ్లేయులు అమలుపరిచిన విద్యా అభివృద్ధి భారతదేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణ అయింది.' స్పష్టీకరించండి.

51. 'భారతదేశం శాంతిప్రియ దేశమెయుండినను సంపూర్ణ నిశ్శస్త్రీకరణను ప్రోత్సాహించుటలేదు.' ఎందుకు ?

*లేదా*

భారతదేశం రష్యాతో ఉత్తమ బాంధవ్యం పొందినది. ఎట్లు ?

52. అస్పృశ్యత నివారణకు రాజ్యాంగబద్ధ మరియు శాసనబద్ధ విధానాలను వివరించండి.

*లేదా*

సంఘటిత కార్మికులకు దొరకు సౌకర్యాలను వివరించండి.

53. 'జైవిక సాంకేతిక జ్ఞానం అభివృద్ధి వలన వ్యవసాయంలో గొప్ప విప్లవం ఏర్పడినది.' వివరించండి.

*లేదా*

'రోడ్ల అభివృద్ధి వ్యవసాయ క్షేత్రంను ప్రోత్సాహించును' వివరించండి.

54. గ్రామీణ మహిళల సబలీకరణంలో మహిళా స్వయం సహాయక సంఘాల పాత్రను వివరించండి.

*లేదా*

కేంద్ర ప్రభుత్వం సేకరించు ముఖ్య పన్నేతర ఆదాయాలను తెల్పండి.

55. 'పొదుపు ఖాతా మరియు ప్రస్తుత (చాల్తి) ఖాతా'కు వున్న వ్యత్యాసలేవి ?

*లేదా*

జీవిత బీమా మరియు సాధరణ బీమాకు వున్న వ్యత్యాసలేవి ?

V. **ఈ కింది ప్రశ్నకు ఎనిమిది నుండి పది వాక్యాలలో జవాబు రాయండి :** 4

56. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో సహాయ నిరాకరణోద్యమాన్ని వివరించండి.

VI. 57. **భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి :** 1 + 3 = 4

a) $82\frac{1}{2}^{o}$ తూర్పు రేఖాంశం

b) కెగా

c) భాక్రానంగల్

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య* **57** *కు బదులుగా)*

భారతీయ జనజీవనమునకు హిమాలయాల వలన కలుగు ప్రయోజనాలేవి ? 4